ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 10.12.2024 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. పేదరికం, ఆకలి నిర్మూలనకు అవసరమైన విధానాలు అమలు చేయడంలో , యువతకు సమాన అవకాశాలు కల్పించడంలో భారత్ ప్రపంచానికి మార్గదర్శకంగా నిలుస్తోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.

2. సివిల్ సర్వీసెస్ 2024 మెయిన్స్ ఫలితాలను యూపీఎస్సీ ఈరోజు విడుదల చేసింది.

3. 7వ స్మార్ట్ ఇన్నోవేషన్ హ్యాకథాన్- SIH ఫైనల్లో భాగంగా ఐఐటీ-హైదరాబాద్ , వర్ధమాన్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలు సాఫ్ట్ వేర్ అంచెలను నిర్వహిస్తాయి.

4. రాష్ట్రంలో మహిళలకు నెలకు 2 వేల 500 రూపాయాలు ఇస్తామన్న హామీని ఎప్పుడు అమలు చేస్తారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

**EARLY PREZ - HUMAN RIGHTS DAY**

అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా ఈరోజు కొత్త ఢిల్లీలో జాతీయ మానవ హక్కుల సంఘం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పాల్గొని ప్రసంగించారు. పేదరికం, ఆకలి దప్పుల నిర్మూలనకు విధానాలు అమలు చేయడం , యువతకు సమాన అవకాశాలు కల్పింపించడం వంటి చర్యల ద్వారా భారత్ ప్రపంచానికి మార్గ దర్శకంగా నిలుస్తుందని రాష్ట్రపతి ఈ సందర్భంగా అన్నారు. 5 వేల సంవత్సరాల నాగరికత కలిగిన మన దేశం కరుణ , సానుభూతి, మొదలైన విలువలకు పెద్ద పీట వేసిందని సమగ్రత , సామరస్యాలతో విరాజిల్లుతోందని అన్నారు. పేదలకు న్యాయం అందించడంలో న్యాయ వ్యవస్థ వంటి కీలక వ్యవస్థలతో పాటు జాతీయ మానవ హక్కుల కమిషన్ అవిశ్రాంతంగా కృషి చేస్తోందని రాష్ట్రపతి కొనియాడారు.

**NSD**

## UPSC MAIN RESULT

సివిల్ సర్వీసెస్ 2024 మెయిన్స్ పరీక్షల ఫలితాలను యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ **UPSC** ఈరోజు విడుదల చేసింది. ఐఏఎస్, ఐఎఫ్ఎస్, ఐపిఎస్, ఇతర కేంద్ర సర్వీసులకు ఎంపిక అయ్యేందుకు ఈ ఫలితాల్లో ఎంపికైన అభ్యర్థులు పర్సనాలిటి టెస్ట్ ఇంటర్వ్యూకు హాజరవుతారు. UPSC అధికార వెబ్ సైట్ లో ఫలితాలను అభ్యర్థులు చూసుకోవచ్చు. రెండు తెలుగు రాష్ట్రాల నుండి 90 మందికి పైగా ఇంటర్వ్యూకు అర్హులు అయినట్లు తెలుస్తోంది.

## NSD

**తెలంగాణ -SIH:**

రాష్ట్రంలోని రెండు కళాశాలల్లో 7వ స్మార్ట్ ఇన్నోవేషన్ హ్యాకథాన్ ( SIH) ఫైనల్ కు సర్వం సిద్ధమైంది. రేపు దేశంలోని 51 కేంద్రాలలో SIH తుది దశ ఏకకాలంలో జరుగుతుంది. తొలిసారిగా జాతీయ ఈవెంట్ కు ఆతిథ్యం ఇస్తున్న రాష్ట్రానికి చెందిన ఐఐటీ-హైదరాబాద్ , వర్ధమాన్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలు SIH లో సాఫ్ట్ వేర్ అంచెను నిర్వహించనున్నాయి. ఈ రెండు కళాశాలల్లో 10 సమస్యలపై 55 పైచిలుకు బృందాల నుంచి 380 మంది వ్యక్తులు పోటీ పడతారు. ఈ హ్యాకథాన్ వ్యవసాయం , పంట వ్యాధుల నిర్వహణ, మార్కెటింగ్, సముద్ర డేటా, ఇతర సారూప్య సమస్యలకు సంబంధించిన 10 సమస్యలపై దృష్టి పెడుతుంది.

దేశంలోని ప్రముఖ విద్యా సంస్థల నుంచి సుమారు 2600 బృందాలు పాల్గొంటున్న SIH ఫైనల్ ను కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రేపు ఉదయం దృశ్య మధ్యామం ద్వారా ప్రారంభిస్తారు. IIT-H డైరెక్టర్ ప్రొఫెసర్ B S మూర్తి మాట్లాడుతూ 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలనే వికసిత్ భారత్ దృక్పథానికి యువత దోహదపడేలా చేసేందుకు ఇది మంచి చొరవ అని అన్నారు.

సౌండ్ బైట్ B S మూర్తి

క్లిష్టమైన సవాళ్లను ఎదుర్కొనేందుకు ఆవిష్కరణలు , సహకారం ద్వారా ప్రభావవంతమైన పరిష్కారాలను కనుగొనడంలో యువత నిబద్ధతను ఈ కార్యక్రమం తెలియజేస్తుందని ఐఐటీ-హైదరాబాద్ ఇన్నోవేషన్, ట్రాన్స్ లేషన్, స్టార్టప్స్ డీన్ ప్రొఫెసర్. సి. మల్లా రెడ్డి అన్నారు.

**యాడ్ హ్యాకథాన్**

ఐఐటీ హైదరాబాద్ లోని బృందాలు వ్యవసాయం సంబంధిత సమస్యలపై దృష్టి పెడుతుండగా, వర్ధమాన్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లోని బృందాలు 36 గంటలపాటు సాగే హ్యాకథాన్ సమయంలో సముద్ర శాస్త్రం , డేటా, అనుబంధ సమస్యలకు సంబంధించిన సవాళ్లను పరిష్కుచేందుకు ని చేస్తాయి. ఇటువంటి హ్యాకథాన్లు యువతలో పరిశోధన , ఆవిష్కరణ నైపుణ్యాలను ప్రోత్సహించి వారి మేధస్సుకు పదును పెడతాయని విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మహాత్మా గాంధీ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ రూరల్ ఎడ్యుకేషన్ ( MGNCRE) మాజీ ఛైర్మన్ డాక్టర్ W G ప్రసన్న కుమార్ అభిప్రాయపడ్డారు.

**(సౌండ్ బైట్/తెలుగు డాక్టర్ W.G ప్రసన్న కుమార్)**

**(MSL)**

**నేటి నుండి ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమ్మె**

విద్యా శాఖలో అంతర్భాగంగా ఉన్న సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమ్మె చే స్తున్నారు. ఇందులో భాగంగా ఆసిఫాబాద్ జిల్లా జిల్లాలోని కేజీబీవీలు , అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల సిబ్బంది సమ్మె నోటీసులను జిల్లా విద్యాశాఖ కార్యాలయ ఏడీ గమినియల్ కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వ శిక్ష అభియాన్ లో అంతర్భాగమైన తాము కూడా సమ్మెలోకి వెళుతున్నట్లు తెలిపారు. తమ సర్వీస్ రెగ్యులర్ అయ్యేవరకు పాఠశాలలో విద్యాబోధన నిలిపివేస్తున్నట్లు హెచ్చరించారు. కేవలం విద్యార్థులకు భోజన వసతి మాత్రమే నిరంతరాయంగా కొనసాగేలా చూస్తామని తెలిపారు. వీరి సమ్మెతో 15 కేజీబీవీ లు , ఒక యూఆర్ఎస్ పాఠశాలలో విద్య బోధన నిలిచిపోనుంది.

**(ఆసిఫాబాద్, పీటీసీ)**

**మంచిర్యాల-గ్రూప్ - ఏర్పాట్లు**

మంచిర్యాల జిల్లాలో ఈ నెల 15, 16 తేదీలలో జరుగనున్న గ్రూప్- 2 పరీక్షను సమర్థవంతంగా నిర్వహించేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ తెలిపారు.జిల్లాలో పరీక్ష నిర్వహణ కోసం 48 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఉదయం 8 గంటల 30 నిమిషాలకు, మధ్యాహ్నం ఒకటిన్నర గంటల నుంచి పరీక్ష కేంద్రంలోనికి అనుమతిస్తామన్నారు.

**(పిటిసి, మంచిర్యాల జిల్లా)**

**కవిత**

రాష్ట్రంలో మహిళలకు నెలకు 2 వేల 500 రూపాయాలు ఇస్తామన్న హామీ ఏమైందని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. ఈ రోజు హైదరాబాద్ తెలంగాణ భవన్ లో తెలంగాణ తల్లి విగ్రహానికి పార్టీ నేతలతో కలిసి పాలభిషేకం చేశారు. సచివాలయంలో ప్రజల్లో స్ఫూర్తి నింపే తెలంగాణ తల్లి విగ్రహాన్ని కాదని కాంగ్రెస్ తల్లి విగ్రాహాన్ని ప్రతిష్టించారని విమర్శించారు. బతుకమ్మను విగ్రహంలో ఎందుకు చేర్చలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో వేలాది మంది ఉద్యమకారులు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేశారని , దీన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు అంగీకరించడం లేదన్నారు.

డెస్క్

**సిరిసిల్ల-పంచాయతి ఎన్నికలు**

గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం గుర్తించిన పోలింగ్ కేంద్రాల పై ఉన్న అభ్యంతరాలను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎల్లుండి లోపు సమర్పించాలని , రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. జిల్లా కలెక్టరేట్ లో గ్రామ

పంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహిస్తున్నారు. జిల్లాలో ఉన్న 260 గ్రామ పంచాయతీలలో ఏర్పాటు చేస్తున్న పోలింగ్ కేంద్రాల వివరాలు అధికారులు వివరించారు.

**(పీటీసీ, సిరిసిల్ల)**

**సిరిసిల్ల-లోక్ అదాలత్**

ఈ నెల 14న నిర్వహించే జాతీయ లోక్ అదాలల్లో అధిక సంఖ్యలో కేసులు పరిష్కరించాలని , రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్జి ఎస్. ప్రేమలత పేర్కొన్నారు. సిరిసిల్లలో పోలీసులు , పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమావేశం లో ఆమె మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ వీలైనన్ని ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.

**( పిటిసి, రాజన్న సిరిసిల్ల )**

**ఆసిఫాబాద్ - సిఆర్టి ల సమ్మె**

సీఆర్టీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 16 నుంచి నిరవధిక సమ్మె చేయనున్నట్లు ఆ సంఘం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు శంకర్ తెలిపారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఏసీఎంఓ ఉద్దవ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సి ఆర్ టి లకు వెంటనే ఎంటీఎస్ అమలు చేయాలన్నారు. పిఆర్సీ అమలు చేయడంతో పాటు గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతి నెల ఒకటో తారీఖున వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ మొత్తాలను వెంటనే విడుదల చేయాలన్నారు.

**(ఆసిఫాబాద్ జిల్లా పిటిసి)**

**మహా కుంభమేళాకు ప్రత్యేక రైలు-యాదాద్రి**

ఉత్తర ప్రదేశ్ లో 2025 లో జరిగే మహాకుంభ మేళా సందర్భంగా ఉత్తరాధి రాష్ట్రాల్లోని ప్రముఖ పుణ్యక్షేత్రాలైన వారణాసి, అయోధ్య, ప్రయాగరాజ్ కు భారత్ గౌరవ్ ట్రెన్ పేరిట ప్రత్యేక రైలు నడుపుతున్నట్లు ఐఆర్ సీటీసీ ప్రతినిధి పవన్ సింగార్ తెలిపారు. యాత్ర వివరాలను జిల్లా కేంద్రంలోని భువనగిరి రైల్వేస్టేషన్లో వెల్లడించారు.

(పీ టీ సీ యాదాద్రి భువనగిరి)